జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 27 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4

## పేదల పక్షపాతి కాసాని ఐలయ్య తమ్మినేని



# ప్రతిధ్వనించిన ఓంకారం



- హరహర మహా దేవ శంభోశంకర
- శివ నామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు
- శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- శివలింగాలు, నందీశ్వరుడికి అభిషేకాలు
- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**కూసుమంచి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

హర హర మహాదేవ శంభో శంకర ఓం నమశివాయ అంటూ కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కెపల్లిలోని బాల కోటేశ్వర స్వామి ఆలయాలలో భక్తుల నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. శివపార్వతుల భక్తుల కోసం కైలాసాన్ని వీడి భూలోకానికి వచ్చిన అపురూపరోజైన మహాశివరాత్రి పర్వదినం భక్తి ప్రవత్తులతో వేడుకగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణలతో శివాలయాలు మారు మ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రాత:కాలం నుంచే దేవాలయాలకు భక్తుల సందడి నెలకొంది. కూసుమంచి గణపేశ్వరాలయంలో స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనాల కోసం భక్తులు బారులు తీరారు. శివలింగానికి పంచామృత అభిషేకాలు, అర్చనలు, నిర్వహించే భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి. శివునికి పంచామృతాలతో పాటుగా చెరుకు రసంతో, కొబ్బరి బొండాల నీళ్లతో, నల్ల ద్రాక్ష పండ్ల రసంతో, అభిషేకం నిర్వహిస్తే శుభాలు కలుగుతాయని భక్తులు భావించి, శివాలయాల్లో పెద్ద ఎత్తున పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు.

మిగతా 2 లో..



## సింగరేణి అవకతవకలపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ను నియమించండి

### అమిత్ షాను కోరిన పొంగులేటి సుధాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సత్తుపల్లి సమీపంలో నాసిరకంగా నిర్మించిన సైలోబంకర్ కారణంగా రెండు సంవత్సరాల మెయింటినెన్స్ పూర్తికాకముందే బీటలు వారి అనారోగ్యానికి కారణమై అనేక శ్వాసకోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్న కిస్టారం గ్రామం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీవాసుల స్థితిగతులను స్వయంగా పరిశీలించిన అనంతరం భారతీయ జనతా పార్టీ స్థానిక నాయకులు గ్రామ ప్రజల అందించిన వినతి పత్రాన్ని స్వయంగా కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షాని కోయంబత్తూర్ లో కలుసుకొని సింగరేణి బాధితుల గోడును భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక

మిగతా 2 లో..



## ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

### ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రిని పోలింగ్ సిబ్బందికి అప్పజెప్పాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో మాట్లాడుతూ, ఒకటికి రెండు సార్లు పోలింగ్ సామగ్రి సరిచూసుకొని తీసుకొని వెళ్ళాలని, ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ పోలింగ్



మిగతా 2 లో..

# పేదల పక్షపాతి కాసాని ఐలయ్య తమ్మినేని

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

బుధవారంప్రాణం పోయేంతవరకు ప్రజల కోసమే పోరాడిన కాసాని ఐలయ్య పేద ప్రజల పక్షపాతి అని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం నాడు సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో సుందరయ్య భవనంలో ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ రైతు కూలీల, కార్మికుల, వృత్తిదారుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలకు ఐలయ్య నాయకత్వం వహించాడన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం అలుపెరగని పోరాటాలు చేశాడని, వేలాది మందికి ఇండ్ల స్థలాలు దక్కాయంటే ఆ ఘనత ఐలయ్యదేనని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వృత్తిదారులందరిని ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించాడన్నారు. పలుసార్లు అనారోగ్యానికి గురైనా, చివరకు క్యాన్సర్‌లాంటి జబ్బుకు గురైనా పోరాటబాట వదలలేదని, ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమాలకు లోటని ఆయన ఆశయాలను కార్యకర్తలు ముందుకు తీసుకుపోవాలని కోరారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ రైతు సంఘాలను, వృత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసి రాజీలేని పోరాటాలు చేసిన ఐలయ్య జీవితం కమ్యూనిస్టులకు ఆదర్శం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భూస్వాములు, పెత్తందారులు, దోపిడీ వర్గాలపై పోరాడిన కాసాని గొప్ప పోరాటయోధుడని, ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగుదామని చెప్పారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా ఐలయ్య చిత్రపటానికి తమ్మినేని పూలమాల వేయగా, నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, బండి పద్మ, యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, జిల్లావ్యాపితంగా వచ్చిన జిల్లా కమిటి, డివిజన్ కమిటి, మండల కార్యదర్శులు, పూర్తికాలం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ విధులను పకడ్బందీగా చేపట్టాలి





విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం ఖమ్మం జిల్లాలో 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని, మొత్తం 4089 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు 9 సెక్టార్ అధికారులు, 28 ప్రిసైడింగ్ అధికారులు, 27 అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు, 58 ఇతర పోలింగ్ సిబ్బంది , 28 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 8 రూట్లలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది, సామాగ్రిని తరలిస్తున్నామని, వీటి కోసం 8 ఆర్టీసీ బస్సులను సన్నద్ధం చేశామని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని, జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని అదనపు కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పోలింగ్ సామాగ్రితో ఎన్నికల విధుల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి తరలివెళ్లి, పోలింగ్ కేంద్రంలో గురువారం నాటి పోలింగ్ కు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.
సహాయ రిటర్నింగ్ అధికారిణి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షణ చేశారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎన్. అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిధ్వనించిన ఓంకార నాధం



శివారాధన, బిల్వపత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు జాగరణ చేస్తూ శివనామస్మరణతో గడిపారు. శివునికి ప్రీతికరమైన నైవేద్యాలను భక్తితో సమర్పించారు. రాత్రి జాగరణ లో భక్తి పాటలు, భజనలు పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాలు కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పులిహోర, చక్ర పొంగలి, మంచినీరు పంపిణీ చేశారు. శివరాత్రి రోజున జాగారం ఉండే భక్తుల సౌకర్యార్థం అని వసతులు ఏర్పాటు చేసినట్లు, అదేవిధంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి తెలిపారు. నూతనంగా ప్రారంభమైన వజ్ర హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంటూరి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కూసుమంచి నుండి శివాలయం బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఉచిత ఆటో సర్వీసును ఏర్పాటు చేశారు. ఇంటూరి నాగరాజు మానవతావాద సేవల ద్వారా అంకితభావంతో కూడిన అభిమానులను స్పష్టంగా స్థాపించుకున్నాడు.

### సింగరేణి అవకతవకలపై సెంట్రల్ విజిలెన్స్

## కమిషన్ ను నియమించండి

రాష్ట్రాల సహ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి వివరించారు. అంతే కాకుండా సత్తుపల్లి, కొత్తగూడెంలో నిర్మించిన క్వార్టర్స్ లో సైతం అనేక అవకతవకులు జరిగాయని వాటిపై సమగ్ర విజిలెన్స్ కమిషన్ ను నియమించి నిగ్గు తేల్చాలని అదేవిధంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న సింగరేణి ప్రజల కోరిక అయినటువంటి సైలోబంకర్ ను తరలించడం లేదా తక్షణమే పునరావాసం కల్పించడంపై అమిత్ షాను కోరగా సానుకూలంగా స్పందించి తక్షణమే దీనిపై విచారణ జరిపించి విజిలెన్స్ కమిషన్ నియమించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు , బాదిత కుటుంబ సభ్యులు తదితరులు సింగరేణి కాలుష్య తీవ్రతను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని తక్షణమే కిష్టారం ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టనని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.

# గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

### పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వరాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు, బారి శ్రీనివాస్, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, పెండ్ర అంజయ్య, చిలక బత్తిని రామారావు తదితరులు పాల్గొన్నారు.



# కలకోడిమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

### నాగబంధకంను అందించిన దాతలను సన్మానించిన చైర్మన్ దిరిశాల దాసురావు.





**తల్లాడ, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని కలకొడిమ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ సహిత కలకోడిమేశ్వర దేవాలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ దిరిశాల దాసురావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గంధం నారాయణ, సీతామహాలక్ష్మి దంపతుల చిన్న కుమార్తె శ్రీలక్ష్మి, నాగబాబు దంపతులు 50 వేలు విలువ చేసే నాగబంధకంను బహుకరించారు. అనంతరం నాగబంధకంను అందించిన దాతలను చైర్మన్ దాసురావుతో పాటు గ్రామ పెద్దలు శాలువాలతో సన్మానించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం రాత్రి 8 గంటలకు స్వామివారి కళ్యాణం వైభోగమేతంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గోళ్ళ శ్రీనివాసరావు, కోటేశ్వరమ్మ దంపతులు తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ జడ్పిటిసి దిరిశాల ప్రమీల, వడ్డే కృష్ణవేణి, చెరుకుపల్లి పుష్పావతి, దిరిశాల చిన్న నరసింహారావు, దిరిశాల బాబు, వడ్డే వెంకటేశ్వరరావు, గోళ్ళ ఐతం రాజు, కొత్తపల్లి పిచ్చయ్య, సాధం చిన్న వెంకటి, కొత్తపల్లి వీరస్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా.... ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి ఖమ్మం కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ పుణ్య దంపతులు బుధవారం తెల్లవారుజామున మల్లేశ్వర స్వామిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు,పంచామృతాలతో అభిషేకం చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు,ఆలయ కమిటీ ప్రముఖులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు పలికారు.వారితో పాటు యూత్ లీడర్స్ సుంకర చిరంజీవి,ఆకుల సాయి, మద్దెల భానుప్రతాప్ తదితరులు మల్లేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాలు సందర్శించిన సండ్ర

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర
### దాతలను అభినందించిన సండ్ర







**కల్లూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి) :**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కల్లూరు మండలంలో గల కాశ్మీర మహాదేవ క్షేత్రం, రావికంపాడు గ్రామంలోని గంగా దేవుళ్ళు శివాలయాలలో ఆ మహాదేవునీ,దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రావికంపాడు,లింగాల గ్రామాలలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పొట్రూ శ్రీనివాసరావు కుమారులు పోట్రు కిరణ్,ప్రవీణ్ సోదరులు కాశ్మీర్ మహాదేవ క్షేత్రం దేవాలయ అభివృద్ధికి రూ. 20 వేలు, రావికంపాడులోని గంగ దేవుళ్ళు ఆలయంలో జరిగిని అన్న ప్రసాదానికి రూ. 5116 రూపాయలను సండ్ర చేతుల మీదుగా ఆలయల అధికారి, కమిటీలకు అందజేసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించినారు.ఈ సందర్భంగా సండ్రని దుశాలవతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,మండల జిల్లా నాయకులు లక్కినేని రఘు,పెద్ద బోయిన మల్లేశ్వరరావు,పెడకంటి రామకృష్ణ,పొట్రూ.కిరణ్,కొరకొప్పు ప్రసాద్,రాచమల్ల నాగేశ్వరావు, దేవరపల్లి భాస్కర్ రావు,చీలం శెట్టి కిరణ్ కుమార్,రాయి సూర్యనారాయణ,అజ్మీర జమలయ్య,కట్ట అర్లప్ప,పెద్ద బోయిన నారాయణరావు,బొల్లం వెంకటేశ్వర్లు,చల్లగుండ్ల వెంకటేశ్వరావు,సామేలు,దార్ల నరసింహారావు,చారుగుండ్ల సందీప్,ఖమ్మంపాటి రమేష్, బానోత్ కృష్ణ,నేపాల్ కృష్ణ, రామవరపు ప్రసాద్,నల్లమోతు సతీష్,వాసిన నారాయణరావు,జినుగు శ్రీనివాసరావు,దేవరపల్లి నాగప్రసాద్, బీరవల్లి పురుషోత్తం, మాదాల రవి,మాదాల వెంకటేశ్వరరావు,బివి,శ్రీను, సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# నూతనకల్లులో మహాశివరాత్రి వేడుకలు..

### అన్నదానాన్ని ప్రారంభించిన అడపా అనిల్ చౌదరి..

**తల్లాడ, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో నాగ కమలేశ్వర స్వామి దేవాలయంలో నాగ కమలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ దంపతులు, పురోహితులు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కామాక్షి కోళ్ల వర్తకుల సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణం చికెన్ సెంటర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**


కామాక్షి కోళ్ల వర్తక సంక్షేమ సంఘం పట్టణ చికెన్ సెంటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పారా సత్యనారాయణ ఆధ్వర్యంలో కామాక్షి కోళ్ల వర్తకుల సంక్షేమ సంఘం ఖమ్మం పట్టణం చికెన్ సెంటర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ లను కలెక్టర్ ముజమిల్ ఖాన్ , నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య చేతుల మీదుగా ఆవిష్కరించారు . చికెన్ ను తింటున్న వాళు 45 డిగ్రీల ఎక్కువ వేడిలో ఉడికించి తినాలని సూచించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పారా సత్యనారాయణ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బర్డ్ఫ్లూ గా వస్తుందని దాన్ని కొక్కిర రోగం అంటారు . 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వచ్చినప్పుడు కూడా చికెన్ మేల నిర్వహించి ప్రజల్లో చికెన్ తినడం పై అవగాహన కల్పించారు . అలాగే మేము కూడా పదివేల మందికి చికెన్ పకోడీ , చికెన్ ఫ్రై , రెండు గుడ్లను పంచే ప్రోగ్రాం త్వరలో సర్దార్ పటేల్ స్టేడియంలో కానీ , పెవిలియన్ గ్రౌండ్లో కానీ ఖమ్మం నగరం పట్టణంలో స్టాల్స్ ఏర్పాటు చేస్తాము అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్కే ఇబ్రహీం , వైస్ ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు , వైస్ ప్రెసిడెంట్ టి శ్రీనివాసరావు , కోశాధికారి వి రాము , జాయింట్ సెక్రెటరీ జనార్దన్ రావు , అబ్దుల్ నబి , సలహాదారులు ఎస్కే జానీ మియా , ఈసీ నంబర్ ఎస్ కే షకీల్ , ఆకుల మధుపాల్ రెడ్డి , యుగంధర్ రెడ్డి , ముత్తలపాటి రాము , బి సత్యనారాయణ , హనుమంతరావు , కల్వకుంట్ల వాసు , మధు , నరేష్ , శ్రీనివాస్ , బాబ్జి , మధు , ఎస్కే మున్నా , ఆర్ హరి , శేషగిరిరావు , వీరభద్రరావు , ఎస్.కె యాసిన్ , సిహెచ్ సాంబశివరావు , రాధాకృష్ణ , ఎస్కే కాజా , ప్రవీణ్ కుమార్ , అమ్మ రమేష్ , స్నేహ కృష్ణ , ఎస్వీఎస్ అశోక్ , ఎస్.కె ఇబ్రహీం , ఎస్కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు అప్పయ్య స్వామి దేవాలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే రాఘమయి

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

**కల్లూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ సమీపంలో వెలసిన కాశ్మీర మహాదేవ క్షేత్రం అప్పయ్య స్వామి ఆలయాన్ని మహా శివరాత్రి పండుగ సందర్భంగా జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాగమయి భక్తులతో కలిసి పాల్గొన్నారు.నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఉన్న ప్రసాదాలు వడ్డించారు.ఎమ్మెల్యే దంపతులు నియోజకవర్గ ప్రజలకు మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు మండల, పట్టణ,పుల్లయ్య బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు ,భక్తులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన కోటిలింగాల జాతర.

## శివయ్యను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే.

**కారేపల్లి,ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి:**

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు.శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.పరమ శివునికి ఇష్టమైన రోజుగా చెప్పుకునే మహాశివరాత్రి రోజున బుదవారం ఇష్ట దైవాన్ని దర్శించుకునేందుకు తెల్లవారు జామునుంచే శివుని దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు.కోటిలింగాల జాతరకు గేటు కారేపల్లి శివాలయానికి భక్తులు పోటేస్తారు.ఉదయం నుంచి ఆ శివయ్య దర్శనం కోసం ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.ఆలయ చైర్మన్ ఆలెం వెంకటేశ్వర్లు అలయ రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూ లైన్లను పాటించే విధంగా,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారాం, సీఐ తిరుపతి రెడ్డిల ఆధ్వర్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా బందోబస్తు చేపట్టారు. మహాశివరాత్రి సందర్భంగావైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కోటిలింగాల జాతరను సందర్శించుకున్నారు.ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆ శివపార్వతులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి రోజున భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షను చేపట్టడం వారికి భక్తికి,హిందూ సాంప్రదాయాలకు నిదర్శమని అన్నారు.ఆ శివయ్య కరునా కటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా తోడుంటూ, ప్రజలు సుఖశాంతులతో



జీవించేలా ఆయురారోగ్యాలు ఆ శివయ్య ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం గేట్ కారేపల్లిలోని శ్రీరామలింగేశ్వర ఆలయం ఈ సందర్శించి,ఆ శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు.స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో పర్నా ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రామ్మూర్తి నాయక్,సొసైటీ చైర్మన్ దుగ్గిని శ్రీనివాసరావు,భీముడు నాయక్,నాగండ్ల జగన్, హీరాలాల్,వినోద్,మేదరి టోనీ,తిరుపతయ్య,ఎండి యాకుబ్ అలీ,గోపాల్ నాయక్,కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి థ్యాంక్స్ చెప్పిన రైతులు.

### నర్సింహులగూడెం ఎత్తిపోతల నుంచి నీరు విడుదల మంత్రి పొంగులేటి చొరవతో రైతులకు తీరనున్న కష్టాలు



**కూసుమంచి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఐదు గ్రామాలకు చెందిన సుమారు 400ఎకరాలకు సంబంధించిన రైతుల కష్టాలు తీరనున్నాయి. గత కొద్ది నెలల క్రితం వచ్చిన అతి భారీ వరదల కారణంగా నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ పూర్తిగా దెబ్బతినడంతో ఐదు గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో సంబంధిత రైతులు గత కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే ఇరిగేషన్



అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి కు ఆ బాధ్యతలను అప్పగించారు. నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను తక్షణమే మరమ్మతులు చేయాలని, వీలున్నంత త్వరగా నీటిని రైతులు సాగు చేసిన పంటలకు అందించాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన ఇరిగేషన్ అధికారులు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను మరమ్మతులు చేయించారు. వారంరోజుల్లో పనులు పూర్తి చేశారు.కాగా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం సంబంధిత ఇరిగేషన్ అధికారులు డీఈ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎత్తిపోతల పథకం నుంచి ఐదు గ్రామాలకు సాగు నీటీనీ విడుదల చేశారు. దీంతో మండలంలోని కూసుమంచి, తుర్కగూడెం, కిష్టాపురం, చేగొమ్మ, చింతలతండా గ్రామాలకు చెందిన సుమారు 400 ఎకరాలకు సాగు నీరు అందించినందుకు రైతులు రాష్ట్ర మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**కూసుమంచి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో గణపేశ్వరాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ పున నిర్మాణ కర్త సాధువీరప్రతాప్ రెడ్డి గణపేశ్వరాలయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపేశ్వరాలయ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఆలయ పున నిర్మాణకర్త సాధు వీర ప్రతాప్ రెడ్డి దంపతులు పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని వేద పండితులు భక్తులకు వివరించారు. శివుడిని పార్వతి దేవి పరిణయమాడిన విధానాన్ని వివరించారు. అనంతరం కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ కార్య నిర్వాహకులు కాముని శ్రీకాంత్, నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

